| Self Assessment Term 1 Model Paper (2025-26) | |
|---|---|
| Telugu - Grade 6 | |
| **Q. No.** | **Correct Answer/Rubric** |
| 1 | C |
| 2 | A |
| 3 | C |
| 4 | A |
| 5 | B |
| 6 | D |
| 7 | C |
| 8 | A |
| 9 | B |
| 10 | C |
| 11 | D |
| 12 | B |
| 13 | B |
| 14 | C |
| 15 | B |
| 16 | C |
| 17 | A |
| 18 | C |
| 19 | B |
| 20 | A |
| 21 | కరము : చేయి<br>అర్థం రాసినందుకు ఒక మార్కు. అర్థవంతంగా వాక్య ప్రయోగం చేసిన వాక్యానికి ఒక మార్కు. |
| 22 | పోరాటం : యుద్ధము<br>అర్థం రాసినందుకు ఒక మార్కు. అర్థవంతంగా వాక్య ప్రయోగం చేసిన వాక్యానికి ఒక మార్కు. |
| 23 | 1—-ఈ<br>2—-ఇ<br>3—- అ<br>4—-ఆ<br>అర్థవంతంగా జతపరిచిన ఒక్కొక వాక్యానికి ½ మార్కు |
| 24 | 1. తెలుగువాళ్ళు కదా 2. కోడి కూసింది 3. కూనిరాగాలూ 4. కళ్ళకు<br>సరైన ఖాళీలో రాసిన ఒక్కొక పదానికి ½ మార్కు |
| 25 | భూమి నాది యన్న భూమి ఫక్కున నవ్వు<br>దానహీను జూచి ధనము నవ్వు<br>కదన భీతు జూచి కాలుండు నవ్వును<br>విశ్వదాభిరామ వినురవేమ!<br><br>నాలుగు పాదాలు సరైన క్రమంలో రాసినట్లయితే పూర్తి మార్కులు. ఒక్కొక్క పాదానికి ఒక మార్కు. |
| 26 | 1. పద్యం ప్రకారం అన్నదానం అన్నిటికంటే గొప్పది.<br>2. కన్నతల్లి కంటే గొప్పవారు లేరు.<br>3. గురువు కంటే ఎవరూ ఎక్కువ కాదు అని చెప్పారు.<br>4. అర్థవంతమైన ప్రశ్నకి ఒక మార్కు. |

SCERT - AP

| Self Assessment Term 1 Model Paper (2025-26) | |
|---|---|
| **Telugu - Grade 6** | |
| **Q. No.** | **Correct Answer/Rubric** |
| 27 | 1. రోమశుడు పలితుడిని 'మిత్రమా' అని సంబోధించాడు.<br>2. వేటగాడు దగ్గరికి వచ్చేసరికి పలితుడు వల కొరికి, తన కన్నంలోకి పరుగెత్తాడు.<br>3. పలితుని, రోమసుని మైత్రి చూసి నిరాశతో వెళ్ళిపోయాడు.<br>4. అర్థవంతమైన ప్రశ్న తయారు చేసినందుకు మార్కు కేటాయించాలి. |
| 28 | చిత్రాన్ని చూసి రాసిన అర్థవంతమైన నాలుగు వాక్యాలకి నాలుగు మార్కులు కేటాయించాలి. ఒక్కొక్క వాక్యానికి ఒక మార్కు. |
| 29 | కవి: గరిమెళ్ళ సత్యనారాయణ<br>కాలం: 20 వ శతాబ్దం<br>రచనలు: 'స్వరాజ్య గీతములు,'హరిజనులు 'పాటలు', ఖండ కావ్యాలు, భక్తి గీతాలు, బాల గీతాలు రాశారు.<br>ఇతర విషయాలు: స్వాతంత్ర్య సమరయోధులు, కవి, రచయిత. ఒక్కో విషయానికి ఒక మార్కు కేటాయించాలి. కవి పరిచయం తప్పక రాయాలి. |
| 30 | కింది ప్రశ్నలకి అర్థవంతమైన ఎనిమిది వాక్యాలు రాసినట్లయితే 8 మార్కులు కేటాయించాలి. ప్రతి అర్థవంతమైన ఒక వాక్యానికి ఒక మార్కు ఇవ్వాలి.<br>A.1. అమ్మ పిల్లలకు అన్నీ సమకూర్చి దైవం కంటే గొప్పదయితే, కష్టపడి సంపాదించి ఆమెకు అందించే నాన్న కూడా అంతే గొప్పవాడు.<br>2.తన భార్యా పిల్లల సుఖాలే తన సుఖాలుగా భావిస్తాడు నాన్న.<br>3.పిల్లలను చేయిపట్టి నడిపిస్తూ, చదివిస్తూ, క్రమశిక్షణలో ఉంచుతాడు.<br>4.పిల్లలు తప్పు చేస్తే మందలించి సరైన దారిలో పెడతాడు.<br>5.పిల్లల ఆనందం కోసం ఎంత కష్టమైన భరిస్తాడు.<br>6.పిల్లలకు అవసరమైన బట్టలు, పెన్నులు, పుస్తకాలు మొదలైనవన్నీ కొని పెడతాడు.<br>7.పిల్లల విజయానికే తపించి, వారు విజయం సాధిస్తే తనకన్నా ఎక్కువ ఆనందిస్తాడు.<br>8.నాన్నే పిల్లలకు కొండంత ధైర్యం, అన్నింటా అండాదండా.<br>(లేదా)<br>B.1. ఆంగ్లేయులు భారతీయుల ప్రాణాలను తీసేవారు, వారికి గౌరవం ఇవ్వలేదు.<br>2.భారతదేశంలో పంటలు పండినా ప్రజలను తిండిలేకుండా చేశారు.<br>3.ఉప్పుపైన కూడా పన్ను వేసి ప్రజలను బాధించారు.<br>4.తిండిలేక ప్రజలు కుక్కలతో పోరాడే పరిస్థితి వచ్చింది.<br>5.ధనం కోసం సారా అమ్మి అనేకమంది మరణానికి కారణమయ్యారు.<br>6.గాంధీ టోపీ ధరించిన విద్యార్థులను బడుల్లోకి రానిచ్చేవారు కాదు.<br>7.సమావేశాలు పెడితే సెక్షన్ 144 కింద అరెస్టులు చేసేవారు, వందేమాతరం పాడనిచ్చేవారు కాదు.<br>8.చేసి, దోపిడీ పాలన నడిపి భారతీయులను అణచివేశారు. |
| 31 | A. తృప్తి కథలో పూర్ణయ్య గొప్పతనం<br>1. పూర్ణయ్య ఊరందరికి తలలో నాలుకలా ఉంటాడని తెలుసుకున్నాను.<br>2. అందుకే అతనిని అందరూ ప్రేమతో "బావగాడు" అని పిలుస్తారు.<br>3. వన సంతర్పణలో అన్ని ఏర్పాట్లు చేసినవాడు పూర్ణయ్యే.<br>4. ప్రతి పనినీ బాధ్యతగా, జాగ్రత్తగా చేసేవాడని గ్రహించాను.<br>5. వంటల గురించి అందరితో మాట్లాడి వారి అభిప్రాయం తీసుకున్నాడు.<br>6. తన నిర్ణయాలను అందరికీ ఆమోదింప చేసే చాకచక్యం గలవాడు.<br>7. ఇతరుల ఆనందంలో తన ఆనందాన్ని చూసుకునే ఆప్యాయ స్వభావం ఉన్నవాడు.<br>8. తానేం తినకపోయినా, అందరూ తృప్తిగా తిన్నారనే సంతోషంలో జీవించే మహోన్నతుడు పూర్ణయ్య.<br>(లేదా)<br>B.1. ఎలుక చాలా తెలివైనది, తనకు ప్రాణభయం కలిగినప్పుడు కూడా భయపడలేదు. తెలివిగా ఆలోచించింది.<br>2. గుడ్లగూబ, పిల్లి రెండూ తన శత్రువులేనని తెలుసుకుంది.<br>3. భయపడకుండా, ఒక శత్రువు నుండి తప్పించుకోవడానికి మరొక శత్రువుతో స్నేహం చేసింది.<br>4. గుడ్లగూబకు పగటివేళ చూపు సరిగా ఉండదని గమనించింది.<br>5. ఆ విషయం ఉపయోగించి, పిల్లితో స్నేహపూర్వకంగా మాట్లాడింది.<br>6. ఆ మాటలు విని గుడ్లగూబ భయపడి అక్కడి నుండి పారిపోయింది.<br>7. వేటగాడు వస్తుండగా ఎలుక వలతాళ్లు కొరికి పిల్లిని కాపాడింది.<br>8. తన తెలివితో ఎలుక రెండు ప్రమాదాల నుండి సులభంగా బయటపడింది. |

| Self Assessment Term 1 Model Paper (2025-26) | |
|---|---|
| Telugu - Grade 6 | |
| **Q. No.** | **Correct Answer/Rubric** |
| 32 | A. పొట్టి శ్రీరాములుగారి త్యాగం<br>1. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం దక్కే వరకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని పొట్టి శ్రీరాములు నిర్ణయించారు.<br>2. ఆయన దీక్షను 19 అక్టోబర్ 1952న ప్రారంభించారు.<br>3. 15 డిసెంబర్ 1952 వరకు ఆమరణ దీక్షను కొనసాగించారు.<br>4. ఆ రోజు రాత్రి 11.30 గంటలకు ఆయన హృదయ స్పందన ఆగిపోయింది.<br>5. ఆయన మరణంతో ఆంధ్రప్రాంతం మూడు రోజుల పాటు అగ్నిగుండమైంది.<br>6. కేంద్ర ప్రభుత్వం తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఇస్తున్నట్లు ప్రకటించింది.<br>7. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి తన ప్రాణాలను త్యాగం చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు.<br>8. ఆ అమరజీవి త్యాగాన్ని ఆంధ్రజాతి ఎప్పటికీ మరచిపోదు.<br>(లేదా)<br>B. జెండా వెంకయ్యగారు<br>1. పింగళి వెంకయ్యగారు మన దేశానికి మువ్వన్నెల జాతీయ జెండాను రూపొందించారు.<br>2. అందుకే ఆయనను ప్రేమతో "జెండా వెంకయ్య" అని పిలుస్తారు.<br>3. ఆయన 2 ఆగస్టు 1878న కృష్ణా జిల్లాలోని భట్ల పెనుమర్రు  గ్రామంలో జన్మించారు.<br>4. దేశభక్తితో నిండిన వెంకయ్యగారు 19వ సైన్యంలో చేరారు.<br>5. 1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలలో బ్రిటిష్ జెండా చూసి ప్రేరణ పొందారు.<br>6. మన దేశానికో ప్రత్యేక జెండా తయారు చేయాలని ఆయన సంకల్పించారు.<br>7. 1921లో మధ్యలో రాట్నం ఉండే మూడురంగుల జాతీయ పతాకాన్ని తయారు చేశారు.<br>8. ఆయన 4 జూలై 1963న స్వర్గస్థులయ్యారు. |
| 33 | A. పాఠంలోని పద్యాల ఆధారంగా మీరు నేర్చుకున్న మంచి గుణాలు .<br>1. గడిచిపోయిన కాలాన్ని తిరిగి తీసుకురాలేము. కాబట్టి సమయాన్ని వృథా చేయకూడదు.<br>2. భూమి నాది  అని పాకులాడకూడదు.<br>3. సంపాదించిన ధనాన్ని దానం చేయాలి.<br>4. చదువును దొంగలెత్తుకుపోలేరు, దొరలు దోచుకోలేరు,<br>5. విద్యకు సాటి వచ్చే ధనం ఈ లోకంలో మరొకటి లేదు.<br>6. ఎదుటివారి మనసుకు బాధ కలిగించేలా మాట్లాడకూడదు.<br>7. చెడును తొందరగా మరచిపోవాలి. మంచిని కలకాలం గుర్తుపెట్టు కోవాలి.<br>8. ఎల్లప్పుడూ నిజాలే పలకాలి. అబద్ధాలు మాట్లాడరాదు.<br>(లేదా)<br>B.<br>ఎలుక : నమస్కారమండీ ! పిల్లిగారూ !<br>పిల్లి : ఆ...... ఏంటీ?<br>ఎలుక : ఒకే చెట్టు కింద బతుకుతున్నాం కద.......<br>ఈ విధంగా సంభాషణ పొడిగించి రాసినందుకు ఒక్కో వాక్యానికి ఒక మార్కు కేటాయించాలి. |

SCERT - AP